# సంచితార్థం!

అవసరాల రామకృష్ణారావు

అనుకున్నవన్నీ ఆచరణలో పెట్టలేని సాధారణ మానవులం? కనక చచ్చినట్టు పడున్నాం గాని లేకపోతే రాత్రి పన్నెండు గంటల తరవాత పార గునపమూ పట్టుకుని నేను మా ఆవిడ గులాబి తోటలోనూ ఆవిడగారు పెట్రోల్ అగ్గిపెట్టె పట్టుకుని నా గ్రంథాలయంలోనూ ప్రత్యక్షమై అనుకున్నపని ఆరంభించవలసిన మాట. అంతటా కసి పెరిగిపోయింది ఒకళ్ళమీద ఒకళ్ళకి. ఆ బదిలీ కాగితాలు నా చేతికి అందిన మరుక్షణం నుంచే.

"నీకేమైనా బుద్ధుందా లేదా? ఈ ఇరవై పూలకుండీలూ మనతో తీసుకెళ్దామంటావా? మనకి బదిలీ అయిన మహాపట్నం ఎలాంటిదో ఎరుగుదువా? ఈ వానాకాలం అక్కడ డైరక్టులారీ వెళ్ళదుట. చుట్టూ తిరిగి రెండు రైళ్లు మారి అక్కణ్ణుంచి ముప్పై మైళ్ళు నాటు బస్సుమీద ప్రయాణం చేస్తేగాని ఆ ఊరు రాదుట.... అదైనా ఆ స్టేషనులో రైలు రెండునిమిషాలకంటె ఆగదుట. ఇంకా రైలు ఆగకుండానే ప్రయాణీకులు కిటికీలలోంచి ఒకటీ ఒకటీ సామాను విసురుతుంటారుట....''

"ఆఁ అన్ని సామానులూ వెళ్తాయి. ఈ రెండుపూలమొక్కలూ వెళ్ళవన్నాయి.

వాళ్లెద్దురూ మీ దంతా బడాయి, అంది నా అర్థాంగి అంతటి నా బాధలోనూ సహ ప్రాంగి అని అయినా అనిపించుకోనంత తేలికగా—అన్నీ వినికూడా.

"అయ్యో పాపం రెండేనా నీపూల కుండీలు? రెండంటే, రెండేనా ఏమిటి? మొన్న తెచ్చి వేసిన ఆరెంజ్ గులాబీలతో కలిపి మహా అంటే ఇరవై రెండు ఉంటాయేమో!''

"ఆఖరి మాట చెబుతున్నాను, ఆ ఇరవై మూడూ ఇక్కడ ఉండవలసిందే!''

ఆ ఇరవై మూడో శాల్తీ తనే అని గ్రహించలేనంత వెర్రిదేం కాదు మా ఆవిడ. "అంతగా వాటిని వదిలి రాలేకపోతే వాటితో పాటు నువ్వూ ఇక్కడే ఉండిపో అంతేగాని వాటిని తీసుకురావడం కుదరదు.'' అని నేను చెప్పకుండానే గ్రహించేసినట్టుంది.

అలాగే! ఆ వెయ్యినూట పదిహేడు ఇక్కడే ఉంటాయి గదా. వాటిని వదిలి ఈ ఇరవై మూడు ఎక్కడికి వెళ్ళగలవు!'' అంది ధీమాగా.

నా పెర్సనల్ లైబ్రరీ ఆ మధ్య లెక్కలేస్తే వెయ్యి దరిదాపుల్లో ఉన్నట్టు తేలింది. అన్ని ఎక్కువ పుస్తకాలున్నాయని సరదా వేసి. ఆ కొరత తీర్చి. వెయ్యి చేశాను. మా ఫ్రండొకడు నూటపదహారు పుస్తకాలు ప్రెజెంటు చేశాడు. ఇద్దరం కలిసి మా యింట్లో చిన్న ఫంక్షన్ లాంటిది ఏర్పాటుచేసి నలుగుర్నీ పిలిచాం కూడా. ఈ మధ్యనే వేలంలో చవగ్గా వస్తే నాలుగు చిన్న అద్దాల బీరువాలు కొని-మా ఆవిడ మూడు రాత్రింబవళ్ళు హోరాహోరీ పోరాడి స్టోర్ రూమ్‌ని లైబ్రరీగా మార్చి ఆ పుస్తకాల బీరువాలు అక్కడికితరలించాను. ఇన్నాళ్ళు బట్టి దిగ్విజయంగా వెలిగిపోతున్న మా సంస్థ ఉన్నట్టుండి ప్రభుత్వంవారు వశపరుచుకుంటారనీ మా కందరికీ బదిలీలు ప్రసాదిస్తారనీ ఎవ రెరుగుదురు?

"అయితే? అందుకనీ, ఎక్కడ పడితే అక్కడ దొరికే ఈ ముళ్ళ మొక్కలకి ఎంచి సేకరించిన యీ ఉద్గ్రంథాలతో సాటి తెస్తుందా? రాళ్ళూ రత్నాలూ ఒకేరకం దారంతో గుచ్చుకుంటారా ఎవరైనా! ఏమి దీని సాహసం! అ మాటే నిలదీశాను.

"చూడండీ, పిల్లలుకూడా ఎక్కడ పడితేఅక్కడ కనిపిస్తారు! అలాగని మానుకుంటున్నారా లేకపోతే ఎవరి పిల్లల్ని వారుకూడా రైలెక్కించుకుంటున్నారా?''

అని ఎదురుసవాలు వేసింది.

ఈ అన్యభాషా ప్రాంతంలో పిల్లలకి చదువులు వంటబట్టక వాళ్ళమ్మగారిఊళ్లో ఉంచి చదివిస్తున్నాం. కన్న ప్రేమకన్న పెంచుకున్న ప్రేమ గొప్పదంటారు కాబట్టి మా శ్రీమతికి ప్రస్తుతం పువ్వులే పుత్రికలు నాకు పుస్తకాలే పుత్రులు.

"వీళ్ళు మన అభిమాన పాత్రులు వీళ్ళని వైలెక్కించడం మన కెలాగా తప్పదు. వీళ్ళు లేకుండా మనం ఎలాగా ఉండలేం. ఈ విషయంలో వారికి అనవసరంగా అల్లరెందుకు గాని.... '

అని అతిత్వరగా రాజీకి వచ్చిన పుస్తకాలూ పూలదండలూ తీసుకెళ్ళక తప్పదని తనకి తనే గడుసుదనంగా గుట్టుగా నిర్ణయంచేసి,

"...ఇల్లు నిండిపోయిన సంసారం ఇంకా చాలా ఉంది. అటువైపు మళ్ళీ చండి కొంచెం తమ దృష్టి ఫయినింగ్ కైంకూడా అట్టే ఇవ్వలేదంటున్నారు."

అని నిమిషాలమీద టాపిక్ మార్చేసింది. అవును అది చెప్పినమాట నిజమే: చేటలూ బుట్టలూ అందర్లూ, చీపుళ్ళూ ఇలాంటి ఒక బల్లైన మనిషి గోడవతలకి గిరవాటు వేయ్యగలిగిన వస్తువుల మాట అటుంచి నలుగురు వస్తాదులు కలిపినా కదపలేని సరుకులు చాలానే చేరేయి మా యింటిలో ఏందార్కి వీటిలో ఏది ముఖం! ఏది కాళ్ళ! తీసికెళ్ళేది ఏది, వదిలేసేది ఏది: ఈ కరువు రోజుల్లో ఏది తీసికెళ్ళకపోతే మళ్ళీ తిప్పిచ్చి కొనుక్కోగలం! ఉదాహరణకి మా అన్నయ్య మా పెళ్ళికి ప్రెజెంట్ చేసిన సోఫాసెట్టు ఉంది. వాడక్కయ్య ఆ వేళకే డబుల్ కాట్ ఇచ్చింది. రెండు పక్కలా అంతో ఇంతో ఉన్నవాళ్ళం. కాస్తో కూస్తో ఇద్దరికీ అర్థు అందమూ తెలుసుమరి. ఇంట్లో సరుకు పెరిగిందంటే పెరిగినమాట నిజమే మరి. సంసారంలో ఏది లేకపోతే జరుగుతుంది కనక! ఏడేళ్ళయి ఆ ఊళ్ళో ఉంటున్నాం అదృష్టవశాత్తూ విశాలమైన ఇల్లే దొరికింది.

ఈ నాడు నాకు ట్రాన్స్ఫర్ అయింది గదా అని కాలుజారి నెలతప్పిన కన్యలా నేనూ పెళ్ళి కెదిగిన కూతురున్న తల్లిలా తనూ ఎప్పుడు భారం దింపుకుందామా అని ఏదో తప్పుచేసినట్టు ఎందుకు బాధపడాలి!

ఎవరికైనా ట్రాన్స్ఫర్ ఆర్డర్సు వచ్చాయో లేదో నాకు తెలీదుగాని. సామానులు సర్దుకున్న ఆ నాలుగు రోజులూ మా ఇద్దరిమధ్యా అనుక్షణం అణుయుద్ధం ప్రజ్వరిల్లేది. నే నేదయినా మాట వరసకి అంటే మీ అమ్మలా ఆకారం అవీ ఆవకాయ గూన లెందుకు?"

"అదే నేను ఆలోచిస్తున్నాను. మీ బాబుని పోలిన బార్లైట్లు రెండున్నాయి కదా కొంపలో వాటితో వీట్ని పడ్డించండి ఏకంగా శని విరగడవుతుంది!"

వెంటనే జవాబు వచ్చేసేది,

"చూడూ ఇన్ని డబ్బాలూ సీసాలూ పోగుచేశావు కదా వీట్నిప్పుడు ఏంచేద్దామనీ!"

"అటక నిండిపోయిన తమ పాత జోళ్ళూ, చిలమరలో కిక్కిరిసిన పాత బేడ్లూ. ఇలాంటి ఇల్లునుండి ఆస్తి కూడబెట్టేరు కదా! ఏం చేసుకుందామనీ"

"కుట్టే వీలేదు ఏంలేదు ఈ కుట్టు మిషనుకూడా ఎందుకూ!"

"అదే నేనూ ఆలోచిస్తున్నాను. హోదాకి కొన్నాంగాని ఎప్పుడైనా వాడాం గనుకనా. మీ కైపుమిషనూ ఇదీ కలిపి అమ్మేద్దాం ఏం! మొగాడుగాడు ఇంతటి కష్టపరిస్థితులలో ఉంటే ఇలాగేనా ప్రవర్తించేదీ! అరదాయా. అకుతాయీ!

అది వస్తంటూనే ఉంది గాని "ఆడదానిమాట విని బాగుపడ్డమగవా డెవడు!" అని మనసులో అనుకొని మా మేనత్త కొడుకు రాంబాబుకి ఉత్తరం వ్రాశాను. "బండెడు సామానులు సర్దుకోలేక ఇలా ఒక్కణ్ణే చస్తున్నాను. వచ్చి కాస్త చెయ్యూత ఇవ్వరా మహానుభావా" అని తనకి తీరికలేకపోతే ఆ మాట రాయొచ్చు. తనకి ఇష్టంలేకపోతే ఆ సంగతి తెలియజేయొచ్చు. కాని అదును దొరికిందిగదా అని ఓ ఆట ఆడించడం అనవసరం. లోకంలో ఓ పూట గంజినీళ్ళు కరువైన వాళ్ళు వేలకొద్దీ ఏడుస్తూంటే ఐహిక సుఖాలకోసం అర్రులుచాచి అష్టయిశ్వర్యాలూమూటగట్టుకుందామని చూసేవాళ్ళందరికీ నా ప్రస్తుత పరిస్థితి చూసి తెలుసుకోవలసింది ఎంతో ఉందిట. పెంచుకున్నవాళ్లు ఆ భారం మొయ్యవలసిందే నట. కొందరు పరలోకంలో అనుభవిస్తే కొందరు ఇక్కడే అనుభవిస్తారుట. వెంటనే వచ్చినజవాబులో ఇదీసారాంశం. ఆలోచించి చూస్తే తను అడిగినప్పుడు మా ఆఫీసులో నేను రాంబాబుకి ఉద్యోగం వేయించలేక పోయాననే సత్యానికీ ఈ ఉత్తరానికీ ఏదో దగ్గర సంబంధమే ఉన్నదనిపించింది. యింట్లో అందరికీ నీళ్ళమజ్జిగే ఆయినా ఏ పూట పెరుగుబిళ్ల వెయ్యకపోయినా విస్తరితన్నేస్తాడువాడు. ఎప్పుడూ బుగ్గని పండా సుబుద్ధీ వెదిమల మధ్య వజీరు సుల్తానూ ఉండవలసిందే వాడికి. ప్రపంచాన్నీ పంచభూతాల్నీ తన అనుగుణంగా నడవలేదని వాడు ఎత్తిపెట్టని తిట్టిపొయ్యని రోజుండదు. "అంతటి అన్నీ విడిచిపెట్టినవాడు కాకపోతే నా కలాంటి జవాబు చెప్పగలడా!" అని సరిపెట్టుకున్నాను.

మా ఆవిడకూడా యిలాంటి చిన్నపిల్లసైజు పరాభవం ఒకటి జరిగిన నాకు కొంత తక్కాంతి వచ్చింది. ఎదురింటి చట్టపావిడ మా యింటికి వచ్చి తనకు తానుగా సామానులు సర్దుతానని మొదలు పెట్టింది. ఆవిడ సర్దింది తక్కువా నణిగింది ఎక్కువా.

"నువ్వేమంటూ అనూ సామానులు సర్దుకునేటప్పుడు మొగాళ్లని మాత్రం యిరు పంచలకి రానియ్యకూడదే అమ్మాయ్! ఊరంతా తిరిగి అపుర్వాపురు

మని యింటికొచ్చి వేలెట్టేదాకా వాయిం చడమే గాని యింట్లో ఏంకావా * ఏం అక్కర్లేదో వాళ్లకేం తెలుస్తుం ? ఏదీ ఒదిలెయ్యకు సుమా! యింకా ఏమిటో అనుకున్నాను. యిదో సామా ! మీ



తాత గారికి బదిలీ అయినప్పుడు ామాన్లు తీసుకెళ్ళేమా అనకాపల్లినుంచి అరస విల్లిదాకా మా బళ్ళు విలబడితే ( ోడ్డుమీద మరో బండికి ఖాళీలేదమక్కో. ంనమేం చేత్తో మోసుకెళ్ళంగదా మీకేం యిద్దర్ని కవి గుప్‌చప్‌గా ఊరుకున్నార. మా

రోజుల్లో ఆయితే పెట్టిబేడాతోపాటు పిల్ల గాడిదల్ని ూడా లెక్క పెట్టుకునే వాళ్లమే అమ్మాయీ! ఆ హరి కథ అలా ంతవరకూ సాగునో ఆవిడ దృష్టి తిరగలిమీద పడింది. ఆదిమ్మని నోరు విడిచి అడిగింది, కుదరదని నోరు తెరిచి చెప్పేసింది ఈవిడ. అంతేలేచి విలబడిపోంంది.

"పెద్దదాన్ని ఏదో అడిగేను గాని ఈ గుణ్ణూ రాళ్ళు కూడా పట్టుకుపోంకవా అమ్మాయీ! యిద్దరు మనుషులున్నారు.

నే నన్నానని కోపం ఒద్దుగాని మరియింత యిల్లొవట్టవి సామానా!'' అవిడ గురించి యిదివరకే ఎదురింటినుంచి వివిఉండేమో ఈవిడ యికక్షణం ఊరుకోలేదు.

"మీరు చెప్పింది విజమే పిన్నిగారూ! అయితే ఒకటి. ఒక్కచేతి నంచీతో ఈ కరువురోజుల్లో చుట్టాలింటికి చేరి నెలలు నెలలు ఉండిపోవడం అందరికీ మాత్రం చేతకాదు. ఎదుటివాళ్ళ ఏ వస్తువుఅయినా తనదిలాగా వాడుకోగల సమదృష్టి ఏ తప శ్శాలికో తప్ప సాధ్యంకాదు.

ఆవిడ మరిక్కడ క్షణం ఉండలేదు. చిరచిర చూస్తూ జారుకుంది "సామాను పెద్దావిడని పట్టుకుని ఏం మాటలవి!"

"లేకపోతే? అడిగింది యివ్వలేదని పేటు ఫిరాయిస్తుందా? మాకు తెలుసునో తెలియదో ఈ మహాజ్ఞానికివాళ్ళు ఊర్కొంటారా? అప్పులేనట. ఎప్పుడు యిది ఖాళీపోతుందా అని ఎదురింటి వాళ్ళంతా కనిపెట్టి చూడని క్షణం లేదుట. యింతటి గుణకీర్తి నన్నే ఎత్తి పొడుతుందా? నేనేనాడు అనుకోనేది!"

ఈ రెండు అనుభవాలు అయ్యాక మరెవరి సహాయమూ మేము అర్థించలేదు ఆశించలేదు కూడా. డబ్బు స్తోమతని ఎలా చెబితే అలా చేసేవాళ్ళు యింకా దొరుకుతున్నారు. కాబట్టి-అలాంటి వాళ్ళ చేత పనులుచేయించి సామానులుకట్టించి స్టేషనుకి తరలించి కొన్ని కొన్ని గూడ్సులో బుక్ చేయించాము. ముఖ్యమైన విలువైనవీ అనుకున్నవి కొన్ని కూడా తీసికెళ్ళేం. ఎలా అంటేనేం చచ్చీ చెడీ అడుగు పెట్టేం.... మా అదృష్టం మంచిదే. మేం అడుగు పెట్టిన ఊరూ, మాకు దొరికిన ఇల్లూ మా దగ్గరికి కూడా సంతృప్తికరంగానే ఉన్నాయి. కాని తీరిక సమయాల్లో నన్నో ప్రశ్న ఇంకా బాధించడం మానలేదు. అందుకు ముందు అందర్నీ ఎరిగినా, ఎందరో తెలిసినా కళ్ళముందు సైన్యాలు బారులు నిలబడితే అర్జునుడు కలవర పడినట్లు ఆనాడు స్టేషనులో దింపబడిన మా మూటలూ వాటి సంఖ్యా చూస్తే మాత్రం నాకు మతి పోయింది! 'ఇద్దరం ఉన్నాం కదా ఇన్ని సామాన్లు అవసరమా!' అనే సందేహంగా భార్యముందు మాత్రం వెల్లడించడానికి అవకాశం లేదు. ఈ విషయంలో ఆవిడకి రెండు మాటలంటూ లేవు 'ఉపయోగిస్తున్న ప్రతీ వస్తువు మనకి అవసరమే!' అని ఆమె చెక్కు చెదరని అభిప్రాయం. పైకి అనలేక పోవచ్చుగాని నా బాధలు నాకున్నాయి ఈ ప్రయాణంలో మా ఎలక్ట్రిక్ గ్రైండర్ పాడయింది. అది రిపేరు చేసేవాళ్ళు మా ఊరి చుట్టుపట్ల లేరు. మా గేస్ పొయ్యి అలా దాచుకుని పూజించవలసిందే. కను చూపుమీద ఇక్కడ గేస్ సప్లయి లేదు. యివి కొనుక్కోకపోతే ఈ బాధ ఉండక పోనుగదా!' అని పొరపాటున నేను అన్నదానికి మా ఆవిడ చెప్పిన జవాబు యిదీ. "ఓ గృహస్థుకి ఓ కొడుకూ కూతురు ఉన్నారనుకుందాం. ఖర్మం చాలక కొడుకు పరీక్షలో ఫేలయ్యాడు వాళ్ళు బీదవాళ్ళు కనుక వాళ్ళిచ్చే రేటుకి తెలిసినంత మేరకే వాళ్ళమ్మాయికి వరుడి నచ్చలేదనుకుందాం. 'వీళ్ళని కనక పోయి ఉంటే ఈ చికాకు తప్పేది కదా!' అని తల్లి తండ్రులు అనుకుంటారా?" దీనికి నేను చెప్పే జవాబు ఏమీ లేక పోయినా ఈ వస్తువుల్ని మా ఆవిడ పిల్లల్లా ప్రేమిస్తోందని స్పష్టం అయింది నాకు. ఈ బంధనాలు మరింత పటిష్టం కాకముందే వీటినుంచి ఎలాగైనా విముక్తులం కావాలి అనిపించింది. ఈ నాగరిక జీవనం ఈ ఆధునిక పరికరాలూ మనిషిని మరింత మరగా మార్చేస్తున్నవేమో అనిపించింది. అసలు ఒకమనిషికి ఎన్ని సామాన్లుండాలి? ఎన్ని జతలు బట్టలయితే సరిపోతాయి? ఎన్ని కేజీల బియ్యం ఎన్ని కూరలు! యెన్ని గదులు? ఇలాంటి విషయాల్లో తలసరి యింతా అని నిర్ణయించడం జరిగే పనేనా? యిది జరగని నాడు ఎవడు గొప్పో యెవరు బీదో దీన్ని నిర్ణయిస్తారు? యిదీ సరిగ్గా నిర్ణయించలేకపోతే కంఫర్ట్‌కీ లగ్జరీకీ సరిహద్దు రేఖ యెలా గీస్తారు? యిలాంటి వందలాది సందేహాలు వెర్రెక్కించేయి నన్ను. నేను మొదట్నుంచీ ప్రేమించి ఆరాధించే మా నాన్నగారి స్నేహితుడు సుబ్రహ్మణ్యం గారికి నా మనసులో ఉన్నదంతా రాసుకుంటేగాని నాకు తోచలేదు. వెంటనే జవాబొచ్చింది 'బాబూ! నీ ఉత్తరం అందింది నా మీద గౌరవం ఉంచి అన్నీ రాసినందుకు ఎంతో సంతోషం. నీకీ మధ్య బదిలీ అయినట్టూ సామాన్లూ అవీ పెరిగి ప్రయాణంలో బాగా ఇబ్బంది పడ్డట్టూ రాశావు! ఇంకా యెన్నెన్నో అనుమానాలు యెంతో చనువుతో వెల్లడించావు నీ సందేహ నివృత్తి చెయ్యడం నా ధర్మం నాయనా! కోరికలు మనిషిని కోతిని చేసి ఆడిస్తాయి! ఏవేవో లేనివి కోరుకొనేలా చేసి పాపాల్ని పెంచుతాయి ఆ పాపాలకి ప్రతిరూపాలే మనం ఇంట్లో చేర్చుకునే సామాన్లు. యెన్నున్నా ఇంకా అన్నీ కావాలని అనిపిస్తుంది. లోకమంతా తెచ్చి ఇంట్లో పెట్టుకుందామనే భయంకరమైన దురాశక్తి ఇదే మొదటి మెట్టు సుమా! నువ్వు సమయానికి గుర్తించి వీటిని అదుపులో పెట్టుకుంటావని చూడడం ఆరోగ్యకరం. ఒక్కటి గ్రహించు నిండు బ్రతుకులు బతికిన మన పూర్వులకి ఇప్పుడు పరికరాలు యెన్నున్నాయి! అయినా వాళ్ళ సుఖశాంతులకేం లోపం వచ్చింది? ధనికులూ ఆధునికులూ వేస్తున్న ఈ వెర్రి తలలకి దూరంగా ఉండు. ఐహికమైన వాటి మీద నయినా భ్రమలు తగ్గించుకుని తామరాకు మీద నీటి బిందువులా జీవించాలి. ఒక మనిషి యెంత తక్కువ సరుకులో జీవించగలడో ప్రయత్నించి సాధించాలి. తాపత్రయం తగ్గించుకుని పరమాత్మని పరిశోధించాలి'

పూర్తిగా అర్థం కాలేదుగాని ఏదో తృప్తి నిచ్చింది ఆ ఉత్తరం. ఇదివచ్చిన రెణ్నెల్లకి కాబోలు ఆయనికి ఉన్నట్టుండి సుస్తీ చేసిందని కబురు తెలిసి నిలుచున్న పళాన వెళ్ళి పడ్డాను. ఆయన ఒంటిమీద తెలివిలేదు: 'తాటాకు పాకా, పేడతో అలికిన అరుగులూ; కుండలతో వంటలూ ఆ నాటి ఏ ఆశ్రమంలోనో అడుగు పెట్టినట్టుంది, నేటి మన కృత్రిమ వాతావరణంలో కూడా ఆయన సామాన్య జీవన సరళి యెంతటి పరిశుద్ధంగా ఉంది!' అని నేనేదో అనబోతే కరణంగారు అందుకున్నారు. 'ఆం గాడిద గుడ్డు. అన్నీ తెంపుకోడం అంత సులువేం కాదు. ఉన్నది యెవర్నయినా ఏ నాడైనా తిననిచ్చేడా. చచ్చేడా! ఇంటిల్లిపాదినీ పస్తులుంచి పైసాపైసా సొమ్ముచేసి నూట ఏభై తులాల బంగారం పోగు చేశాడు. యెవడికో తెలిసింది, రాత్రికి రాత్రి కన్నం వేసి యెత్తుకు పోయాడు. ఆ దెబ్బతో చూపూ మాటా పడిపోయాయి!' ఇక వినలేక తిరుగురైల్లో ఇల్లు చేరుకున్నాను.

అనుకున్నవన్నీ ఆచరణలో పెట్టలేని సామాన్యులం కనక ఊరుకున్నాంగాని. నేను ఇల్లు చేరిన ఆ నాటి రాత్రి ఆకులూ వక్కలూ పట్టుకుని మా ఆవిడా మంచి గంధమూ మల్లెపువ్వులూ పట్టుకుని నేనూ ఒకరికోసం ఒకరం యెంత సేపైనా యెదురు చూడవలసిన మాట.